నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
23 డిసెంబర్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

### ఎన్నికలంటే సిరా చుక్క కాదు..

# ప్రజాస్వామ్యాన్ని వెలిగించే వేగుచుక్క





**అందరం కలిసి ఆలపాటి రాజాని గెలిపించుకుందాం**

**పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని పిలుపు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజకీయ రంగంలో ఎంతో అనుభవం ఉంది పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అండగా ఉండే మాజీ మంత్రి సీనియర్ తెదేపా నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్న సందర్భంగా గుంటూరులోని స్థానిక వివాహ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన పట్టా భద్రుల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టాభద్రులను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి పెమ్మసాని మాట్లాడుతూ... "గుండెలపై పసుపు పచ్చబొట్టు పొడుచుకున్న టిడిపి కార్యకర్తలకు అభివందనలు చెప్పారు. ఎన్నికలు అంటే వేలిపై వేసే సిరా చుక్క కాదు, ప్రజాస్వామ్యాన్ని వెలిగించే వేగు చుక్క. ఓటు అంటే వ్యక్తుల మధ్య యుద్ధం కాదు, ప్రగతికి అద్దం. ఇలాంటి చట్టసభల్లో ఎన్నుకునే అభ్యర్థులు మేధావులైన ఉండాలన్నారు. ఇందులో గ్రాడ్యుయేట్స్ తో పాటు ఉపాధ్యాయులే కీలకంగా వ్యవహరిస్తారు. ఆ ఉపాధ్యాయులకు అందరికంటే ఎక్కువగా ఈ ఎన్నికల

మిగతా 3వ పేజీలో



# అర్హులకు సంక్షేమం ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ చీఫ్ విప్ జీ.వీ ఆంజనేయులు వెల్లడి
- లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. సంక్షేమంతో పాటు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో నిస్సహాయులకు అండగా నిలవడం ఎంతో సంతోషం, సంతృప్తిని ఇస్తోందన్నారు. ఆదివారం స్థానిక వినుకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నలుగురికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 6 లక్షల విలువైన ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చివరి లబ్దిదారులకు వరకు కూడా అభివృద్ధి, సంక్షేమఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు తెలిపారు.

# కక్ష కన్నా క్షమాబిక్ష గొప్పది

**కొల్లిపర సెమీ క్రిస్మస్ వేడుకల్లో పెమ్మసాని, ఆలపాటి**





**తెనాలి, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండల కేంద్రంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పాస్టర్ ఈమని మోహన్ రావు ప్రార్ధనలు నిర్వహించి ప్రజాప్రతినిధులకు, ఇతరులకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తరువాత పెమ్మసాని మాట్లాడుతూ "కత్తి కన్నా కరుణ గొప్పది కక్ష కన్నా క్షమాబిక్ష గొప్పది అని బోధించారు. ప్రేమ, కరుణా మూర్తీభవించిన కొల్లిపర క్రైస్తవ సోదర సోదరీమణులకు వందనలు తెలిపారు. మేము చిన్నతనంలో రావిపాడు లోని ఒక క్రైస్తవ మిషనరీ

మిగతా 3వ పేజీలో

## నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పాదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

| | |
|---|---|
| **పి. బాలు (చిన కొండయ్య)**<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | **జి.శ్రీనివాసరావు**<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| **ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)**<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | **జి.హిరన్మాయి(కన్నల్)**<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| **శేషగిరి రాజు**<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | **వై.ఏసుబాబు**<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | **బి.పూర్ణచంద్రరావు**<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | **చెవుల రంగారావు**<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| **యం.కృష్ణ**<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9893309149 | **వి.రవికుమార్**<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9949382676 | **డి. చైతన్య**<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9949382676 | **వి.లూథర్**<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| **జి.ఏలియా**<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9291131959 | **బి.సాంబశివరావు**<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | **రమేష్**<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | **ఎస్.వెంకటేశ్వర్లు**<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| **కె.నాగరాజు**<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | **డి.రమేష్**<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | **పి.లక్ష్మణ్ నారాయణ**<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | **ఎస్.కె. రవూఫ్**<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| **వి.వెంకట్‌రెడ్డి**<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 8019199991 | **బి.గురవయ్య**<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | **వి.లక్ష్మీనారాయణ**<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | **పి.వెంకటేశ్వర్లు**<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| **టి.శ్రీకాంత్**<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | **పి.మణికంఠ**<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | **ఎస్.డి.మహబూబ్**<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | **పి.అమర్**<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9985646999 |
| **ఎం.కోటేశ్వరరావు**<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 | **డి.మల్లికార్జునరావు**<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | **రమేష్**<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | **రాజ్‌కుమార్**<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 |

## నేడు డయల్ యువర్ కమిషనర్



**గుంటూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నేడు గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలో ఏర్పాటు చేసే స్కూల్ కాంప్లెక్స్‌ల వివరాలు కార్యాలయాల్లో డిస్ ప్లే చేయండి

**జిల్లా విద్యాశాఖాధికారి సి.వి రేణుక**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొత్తగా గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేయనున్న స్కూల్ కాంప్లెక్స్ సముదాయాల వివరాల ఉత్తర్వుల జాబితాలను జిల్లాలోని అందరూ ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశఖధికారులు వారి వారి కార్యాలయాలలో ప్రదర్శించాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి రేణుక ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ అంశం పై ఏవైనా అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఈనెల 27వ తేదీలోపు జిల్లా విద్యాశఖధికారి, మండల విద్యాశాఖాధికారుల కార్యాలయాలలో నేరుగా అందించాలని సూచించారు. ఈనెల 23 నుండి విద్యాశాఖ వెబ్సైట్ https://cse.ap.gov.in ద్వారా తెలియజేయడానికి అవకాశం ఉందని ఈ సమాచారాన్ని అందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి రేణుక జిల్లాలోని ఎంఈఓ లకు, డిప్యూటీ డి ఈ ఓ లకు తెలియజేశారు.

## ఆన్‌లైన్‌లో అప్పు ఇచ్చే వారికి 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష



**గుంటూరు, మేజర్ న్యూస్ :** లోన్ యాప్‌లు, వడ్డీ వ్యాపారులకు కేంద్రం షాక్ ఇచ్చింది. లోన్ యాప్‌ల వేధింపుల కారణంగా ఎంతోమంది ఆత్మహత్య చేసుకుంటున్న నేపథ్యంలో వాటిని కట్టడి చేసేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. చట్టబద్ధమైన సంస్థ ద్వారా కాకుండా, భౌతికంగా లేదా ఆన్‌లైన్‌లో అప్పు ఇచ్చేవారికి 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష, రూ.కోటి జరిమానా విధించేలా ముసాయిదాను ప్రభుత్వం రూపొందించింది. ఇది అమలైతే బంధువులకు ఇచ్చే రుణాలు మినహా వడ్డీ వ్యాపారులు, లోన్ యాప్‌లు అప్పులు ఇవ్వడం ఇక కుదరనట్టే.

## పెంచిన విద్యుత్ చార్జీల బిల్లులను దగ్ధం

గుంటూరు, మేజర్ న్యూస్ : పెంచిన 60 72 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఉండవల్లి అంబేద్కర్ నగర్ లో ఆదివారం నాడు విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు. నిత్యవసర వస్తువుల దరల పెరుగుదలతో ప్రజలు సతమతమవుతుంటే అవి చాలా వన్నట్లు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం సరైనది కాదని అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలని రవి డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్తు మీటర్ల స్థానంలో ఆదాని స్మార్ట్ మీటర్లు పెట్టి వాటి భారాన్ని కూడా ప్రజలపై ఎందుకు మోపుతున్నారని ప్రశ్నించారు. ఆదాని స్మార్ట్ మీటర్లను అమర్చటం వెంటనే నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు సంకురు ఇమ్మానియేల్ రాజు కంచర్ల శేషయ్య, బి కోటేశ్వరరావు ఓలేటి రమేష్, కే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

**గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉన్నత విద్యావంతులు, అనుభజ్ఞులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గ్రాడ్యుయేటర్స్ ఆశీర్వదించాలని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి భారీ మెజారిటీ ఇస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం గుంటూరులో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి "ఆలపాటి రాజేంద్ర ప్రసాద్" ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అయ్యింది. ఈ కాలంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని అమలు చేసి, ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా ప్రభుత్వ పాలన ఉందన్నారు. అకుంఠిత దీక్షతో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన ఈ కార్యక్రమాలో మేము ప్రజాప్రతినిధులుగా భాగస్వాములు అయ్యినందుకు మాకు చాలా ఆనందంగా ఉంది. 2024లో ఎన్డీయే కూటమి తరపున పోటీచేసిన మమ్మల్ని నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపించిన మాదిరిగా, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అఖండ మెజారిటితో గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఎన్నో పదవులు అలంకరించిన నేత, అనుభవజ్ఞులు, ప్రజల కష్ట సుఖాలు తెలిసిన నేత ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , ఇటువంటి వ్యక్తికి పట్టం కట్టడం మన బాధ్యత. ఆశీర్వదించడం మన ధర్మం. కృష్ణా, గుంటూరులోనే అత్యధికంగా 25,000 పైగా గ్రాడ్యుయేట్ ఓటర్లు గా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి నమోదు అయ్యారంటే, ఈ నియోజకవర్గంలో ఎంతోమంది విజ్ఞులు, విశ్లేషకులు అందరూ ఉండటం మనందరికీ గర్వకారణం. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నుండి అత్యధిక మెజారిటీని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్కి ఇచ్చి, అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆమె ఆలపాటికి హామీ ఇచ్చారు..

# సీజ్ ద బైక్..! ఇద్దరికీ హెల్మెట్ ఉండాల్సిందే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




- రోడ్డుపైనే చలాన్లు వసూలు
- ఏపీ పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి జూన్ నుంచి సెప్టెంబరు వరకు 667 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ విషయంపై హైకోర్టు సీరియస్ అయింది. మోటార్ వాహనాల చట్టం అమలు చేయడంలో వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించింది. సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే పోలీసులు నిలబడి చలాన్లు వసూలు చేయాలని సూచించింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలను పోలీసులు ఎందుకు లైట్ తీసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సంగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. పోలీసులు నేరుగా రోడ్లపై ఉంటే నేరాల సంఖ్య కూడా తగ్గుతుందని అభిప్రాయపడింది. అక్కడే హెల్మెట్ ఉందా లేదా చూసి రికార్డుల తనిఖీ అన్ని జరిగిపోతాయన్నారు. రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని ఇది టంత మాత్రం క్షేమం కాదని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాహనాలు నడిపే వ్యక్తి కాకుండా వెనుకున కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కోర్టు ఆదేశించింది. అలాంటి చేయని వారిపై మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.కొందరు సంవత్సరాలుగా చలాన్లు కట్టలేదని వారిపై సెక్షన్ 167, సెక్షన్ 206 ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారి వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించింది. ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడింది కోర్టు. ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. ప్రచార మాధ్యమాల్లో యాడ్లు, సైన్‌బోర్డుల ద్వారా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పింది. చలాన్లు టలా వేస్తున్నారు? ఎలా వసూలు చేస్తున్నారు? చట్టం కఠినంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలేంటీ? రోడ్లపై తనిఖీలకు ఏర్పాటు చేసిన టీంలు ఎన్ని? అన్ని వివరాలతో అఫిడవిట్ వేయాలని పోలీసులను ఆదేశించింది. అనంతరం విచారరణ మూడు వారాలు వాయిదా వేసింది.

# జీసస్ ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలి

**ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి**



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, అందరూ అలవర్చుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ జంగా రాకను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ.. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలి. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది. క్రిస్మస్ అంటే ప్రేమ, దయ, కరుణ. మనమేంటో ఇతరులకు తెలియజెప్పడం. ప్రతిఒక్కరి పట్ల ప్రేమ, శాంతిని కలిగి ఉండాలని జీసస్ బోధించారు. . దేవుడు మనకు అనేక పరీక్షలు పెడతాడు. వాటన్నింటిని కృషి, పట్టుదల, కఠోర శ్రమతో అధిగమించాలి. దేవుడు ప్రతిఒక్కరికి శక్తినిస్తాడు. మన గురించి కాకుండా సమాజం గురించి కూడా ఆలోచించాలి. దేశానికి నువ్వేమి చేశావని గుర్తుంచుకోవాలి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగా సురేష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మునగానిమ్మయ్య, మాజీ జెడ్పీటిసి భూషణం చెన్నయ్య, చింతపల్లి హసనా మద్, జంగా సైదులు, బొమ్ము వెంకటేష్ బొమ్ము రవి, ఉప్పుకొండలు, లంక మల్లు వెంకటేశ్వర్లు, చలవాది సాంబయ్య వాసం అచ్చయ్య, పోలే పెద్ద జానయ్య, జక్కుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా పావులు కదపడంలో నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు

**మంగళగిరి మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చెస్ లో వేగవంతంగా పావులు కదపడంలో ప్రపంచ రికార్డు సాధించాడు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ – 175 పజిల్స్" ప్రపంచ రికార్డును సాధించాడు. ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ నుండి అధికారిక ధృవీకరణను అందుకున్నందుకు నారా కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ "చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిల్‌ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుండి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాంశ్ ఈ రికార్డును సాధించగలిగాడు.

**మరో 2రికార్డులు కూడా దేవాన్ష్ సొంతం.**

ఇదిలావుండగా ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమి 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5నిమిషాల్లో అమర్చాడు, మొత్తం 32





ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చుని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో మన పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారనడానికి దేవాన్ష్ నిదర్శనం.

**దేవాన్ష్ మెరుపువేగాన్ని కళ్లారా చూశాను**

పిన్నవయసులో తనయుడు దేవాన్ష్ సాధించిన ఈ విజయంపై తండ్రి లోకేష్ స్పందిస్తూ... "దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం నేను ప్రత్యక్షంగా చూశాను. క్రీడను ఉత్సాహంగా స్వీకరించాడు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుండి ప్రేరణ పొందాడు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి నేను ధన్యవాదాలు చెబుతున్నాను" అన్నారు. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. దేవాన్ష్ కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి ఈ విజయంపై స్పందిస్తూ "దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన ఆయన మానసిక చురుకుదనం అపారం. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నేను విశ్వసిస్తున్నాను" అన్నారు.

# మణిపురం పై ఓవర్ ప్రక్కన ఆక్రమణలు తొలగించండి

గుంటూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్

చిన్నేరు కుంట, మణిపురం పై ఓవర్ ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలని, ఆక్రమణల తొలగింపుకు అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, తొలగించిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు ఆదేశించారు. ఆదివారం కమిషనర్ గారు స్థానిక ఆర్టీసి కాలనీ రోడ్ లోని చిన్నేరు కుంట, మణిపురం పై ఓవర్ ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు తొలుత చిన్నేరు కుంటని పరిశీలించి, గతంలో చేపట్టిన పనులు, పెండింగ్ పనుల



వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని, పనుల వేగవంతంకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్నేరు కుంట చుట్టు పక్కల ఆక్రమణల తొలగింపు చేపట్టడానికి సోమవారం నోటీసులు జారీ చేయాలని సిటీ ప్లానర్ ని ఆదేశించారు. కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి పనులను చేపట్టడానికి ఇంజినీరింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మణిపురం పై ఓవర్ కి ఇరువైపులా ఆక్రమణలను పరిశీలించి తక్షణం ఆక్రమణల తొలగింపుకు కార్యాచరణ ప్రారంభించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి మల్లికార్జున, టిపిఎస్ లక్ష్మణస్వామి, డిఈఈ నాగభూషణం, ఏఈ సాంబశివరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సరస్వతీ పవర్ ఎసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ల సర్కార్ నిర్ణయం..!.

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్‌కు చెందిన సరస్వతీ పవర్, ఇండస్ట్రీస్ కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ, ఎసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రద్దుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధమవుతోంది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లిలో 4.84 ఎకరాల ప్రభుత్వ భూములను తప్పుగా రిజిస్ట్రేషన్ చేశారని, ఆ దస్తావేజులను రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్ అరుణ్‌బాబుకు మాచవరం తహసీల్దార్ క్షమారాణి నివేదిక ఇచ్చారు. జగన్, ఆయన కుటుంబసభ్యులు మాచవరం మండలంలో సరస్వతీ పవర్, ఇండస్ట్రీస్ పేరుతో కొన్న భూముల్లో ఎసైన్డ్, ప్రభుత్వ స్థలాలు ఉన్నట్లు అధికారులు ఇటీవలే నిగ్గుతేల్చడమే కాకుండా స్వాధీన పరుచుకునేందుకు సంబంధీకులకు నోటీసులు జారీ చేసి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో ఇది ప్రభుత్వ భూమి అని... ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ హెచ్చరిక బోర్డులు పాతారు. తాజాగా రిజిస్టర్డ్ దస్తావేజులను రద్దు చేసేందుకు అడుగులు

- **వేమవరంలో 24.84 ఎకరాలు స్వాధీనం**
- **సరస్వతీ పవర్ భూముల్లో బోర్డులు పాతిన అధికారులు**
- **పల్నాడు కలెక్టర్‌కు నివేదిక అందజేసిన అధికారులు**

వేస్తున్నారు.

**ఎసైన్డ్ భూముల స్వాధీనం**

వేమవరంలో 32 మంది ఎసైనీలకు గతనెలలో రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. తాము భూముల విక్రయించిన మాట వాస్తవమేనని లబ్ధిదారులు కొందరు అంగీకరించారు. దీంతో వేమవరంలో 19 మంది నుంచి 13.80 ఎకరాల భూమిని తిరిగి తీసుకునేలా ఆర్డర్ ఇచ్చి స్వాధీనం చేసుకున్నారు. సరస్వతీ యాజమాన్యానికి అమ్మలేదని చెప్పిన మిగతా 6.20 ఎకరాల భూమినీ ఎసైన్‌దారుల నుంచి స్వాధీనం చేసుకోవడమే కాకుండా తప్పుడు రిజిస్ట్రేషన్ అయినట్లు అధికారులు గుర్తించారు. పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాలకు గానూ 0.75 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకున్నారు. మిగతా 3.1 ఎకరాలు ఆక్రమణలో ఉందని తేల్చి స్వాధీనం చేసుకోవడమే కాకుండా నోటీసు బోర్డులు పాతారు. 0.95 సెంట్ల భూమిలో అసలైన లబ్ధిదారే సాగులోనే ఉన్నారని, కాకపోతే వెబ్‌ల్యాండ్‌లో వేరే వ్యక్తి పేరు ఉండడంతో వారికి నోటీసులిచ్చారు.

**సిమెంట్ కర్మాగారం నెలకొల్పే పేరుతో**

సిమెంటు కర్మాగారం నెలకొల్పే పేరుతో సరస్వతీ యాజమాన్యం వేమవరం, చెన్నాయపాలెం, పిన్నెల్లి గ్రామాల్లో భూములను సేకరించింది. కొందరు ఎసైనీలు 2015లో భూములు అమ్మారు. ఇటీవల జగన్, ఆయన కుటుంబసభ్యుల మధ్య సరస్వతీ పవర్ ఆస్తుల పంపకంపై వివాదం తలెత్తింది. కొన్న భూముల్లో ప్రభుత్వ, ఎసైన్డ్, అటవీ భూములున్నాయని ఆరోపణలు రావడంతో నవంబరు 5వ తేదీన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వేమవరం వచ్చి భూములను పరిశీలించి..పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని పల్నాడు కలెక్టర్‌ను కోరారు. ఈ నేపథ్యంలో సరస్వతీ పవర్ ఆధీనంలో ఎసైన్డ్ భూములు ఉన్నది వాస్తవమేనని, తప్పుగా రిజిస్ట్రేషన్ చేశారని స్థానిక రెవెన్యూ యంత్రాంగం గుర్తించి, రద్దుకు నోటీసులు జారీ చేసింది.

# ఎన్నికలంటే సిరా చుక్క కాదు.. ప్రజాస్వామ్యాన్ని వెలిగించే వేగుచుక్క

(మొదటి పేజీ తరువాయి)



విలువ తెలుసని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీకి వెన్నులో వణుకు పుట్టించేలా వాళ్లకి ఓటమి రుచి చూపించారు. ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరు గమనించాలి. గుంతలు పడ్డ ప్రతి రోడ్డును పూడుస్తున్నారు. అమరావతిలో నిర్మాణాలు ఆకాశ హర్మ్యాలను తలపిస్తున్నాయి. గడచిన ఐదేళ్లలో ఒక బ్రిడ్జి కట్టినోడు లేడు, రైల్వే ప్రాజెక్టు తెచ్చినోడు లేడు కనీసం గుంతలు పడ్డ రోడ్లపై ఒక తట్ట మట్టి వేసినోడు లేడు. అందుకు భిన్నంగా కేవలం ఆరు నెలల్లోనే అభివృద్ధిని సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానికే సొంతం. గతంలో ఎప్పుడూ కనిపించని అభివృద్ధి ఈరోజు జరుగుతుంది అంటే అది కేవలం అభివృద్ధికి పరితపించే ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లేసాధ్యమ వుతుందన్నారు. అది ఆయన తప నే అన్నారు .మీకోసం గల్లీ నుంచి ఢిల్లీకి అమరావతి నుంచి అమెరికాకి మీరు ఒక అడుగు వేస్తే మేము 100 అడుగులు వేస్తూ.. అభివృద్ధి కోసం మీకోసం ఎంతైనా కష్టపడతాం. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల రీత్యా కూటమి ఒప్పందానికి అంగీకరించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 55 వేల మెజారిటీ తీసుకువచ్చేలా ఆలపాటి రాజా తెనాలిలో కష్టపడ్డారు. అలాంటి నాయకుడిని పార్టీ గుర్తించి నేడు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన సందర్భంలో ప్రతి ఒక్కరు కృషిచేసి ఆయనకు మెజారిటీని అందించాలి." అని వివరించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి, జీవి ఆంజనేయులు, మొహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, పంచుమర్తి అనురాధ, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ అబద్దయ్య, లిడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, గుంటూరు జిల్లా జనసేన ఇన్చార్జి గాదె వెంకటేశ్వరరావు, స్టేట్ ఎస్టీ సెల్ టిడిపి ప్రెసిడెంట్ దారు నాయక్, మాజీ ఎమ్మెల్సీ ఎస్ రామకృష్ణ పలురు తెదేపా, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కక్ష కన్నా క్షమాబిక్ష గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

స్కూల్లో చదువుకున్నాం. అక్కడ కూడా చాలా మంది కన్వర్టర్ క్రిస్టియన్లు ఉన్నారు. అక్కడ ఎన్నో త్యాగాలు చేసిన నన్స్ మాకోసం చదువులు చెప్పిన ఆ అమ్మలను ఎప్పటికీ మర్చిపోలేను. నేను అమెరికాలో ఎన్నో ఏళ్లుగా ఉన్నప్పటికీ ఎంతో మంది క్రిస్టియన్లు నాకు స్నేహితులుగా, సహచరులుగా ఉన్నారు. మేము ఇక్కడ ఉన్నప్పటికీ అక్కడ మా కంపెనీ వ్యవహారాలను కూడా పలువురు క్రిస్టియన్ సహచరులు చూసుకుంటున్నారు. ఇక్కడ దీపావళి, దసరా ఎలా అయితే చేసుకుంటామో అమెరికాలో క్రిస్మస్‌ని అంత ఘనంగా, సంతోషంగా అందరం కలిసి నిర్వహించుకుంటాం. ఒకరికి ఒకరం బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ ఎంతో ఆనందంగా అమెరికాలో క్రిస్మస్ పండుగను జరుపుకుంటాం. అలాగే ప్రతి ఒక్కరూ మతసామరస్యం పాటిస్తూ, కలిసి మెలిసి జీవించాలని కోరుకుంటున్నాను." అని చెప్పారు. ఈ సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మండల పార్టీ నాయకులు చిన్నకోటిరెడ్డి, వంగా సాంబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డి సి చైర్మన్ పగడాల భాస్కర్ ను సత్కరించిన కూటమి నాయకులు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి ఇటీవల తంగెడ మేజర్ కాలువ డిసి చైర్మన్ గా నియమితులైన పగడాల భాస్కరరావు ను గామాలపాడు ఎన్డీఏ కూటమి నాయకులు చలవాది సాంబయ్య ఉప్పు కొండలు, లంకేమళ్ళ వెంకటేశ్వర్లు దాచేపల్లి లోని భాస్కరరావు నివాసంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయనను దృశ్యాలువాతో సత్కరించి ఆయన భవిష్యత్తులో ఇంకా ఎన్నో పదవులు అధిరోహించి ప్రజలకు అండగా నిలిచి మరిన్ని సేవలు చేయాలని ఆయన కు శుభాకాంక్షలు తెలియజేశారు

# కులమతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్

### ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్



**గుంటూరు మేజర్ న్యూస్ :** కులమతాలకు అతీతంగా ఘనంగా చేసుకు నే పండుగ క్రిస్మస్ అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. డేగల యూత్ ఆధ్వర్యంలో శారద కాలనీ లోని షెకీనా ప్రార్థన మందిరంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చర్చి ఫాస్టర్ జి.విజయ్ కుమార్ తో కలిసి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభకర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని కోరారు. ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్ధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డేగల యూత్ సునీల్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ధూళిపాళ్ల



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** ఆదివారం రాత్రి చేబ్రోలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకు కట్ చేశారు. ప్రముఖ సమాజ సేవకులు మోపర్తి జాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## అఘోరీ దాడి ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హేచ్ అర్ సి)కి బాధితుడు ఫిర్యాదు

**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి ఆటోనగర్ ఆల్ఫా హెూటల్ ఎదుట గత నెల 18 వ తేదీన ఓ కార్ వాష్ సెంటర్ వద్ద అఘోరీ జరిపిన దాడిలో గాయపడిన ఆరేపల్లి రాజు అనే మీడియా ప్రతినిధి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) కి ఫిర్యాదు చేశారు. మంగళగిరికి చెందిన ఓ ప్రజాప్రతినిధి పదవీ ప్రమాణ స్వీకారం సందర్భంగా వార్త కవరేజ్ కి విలేకరులు వెళ్ళగా అదే ప్రాంతంలో కార్ వాష్ సెంటర్ వద్ద మారణాయుధాలతో నగ్నంగా తిరుగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న సందర్భంలో పలువురు విలేకరులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అదే సమయంలో అఘోరీ తన కారులో ఉన్న ఇనుప రాడ్డును తీసుకొని విలేకరితోపాటు కార్ వాష్ సెంటర్లో ఉన్న యువకులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడింది. ఈ ఘటనలో విలేఖరి కాలు విరిగి తీవ్ర గాయాలపాలవగా స్థానికులు ఆస్పత్రిలో చేర్చారు. కాగా సదరు ఘటనలో పోలీసులు అఘోరిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై దాడికి పాల్పడిన అఘోరీపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) కి బాధితుడు ఫిర్యాదు చేశారు.

# అర్ధరాత్రి వేళల్లో అనవసరంగా తిరిగితే కేసులు నమోదు చేయండి





- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపండి
- ఏళ్ళ తరబడి స్టేషనలలో ఉన్న వాహనాలను ఓనర్లకు అప్పగించాడమో, వేలం వేయడమో చేయండి
- ఎస్ హెచ్ ఓలకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** అర్ధరాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లాలోని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. గుంటూరు జిల్లాలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేపడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల అణచివేత, అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసే విధంగా కట్టు దిట్టమైన భద్రతా చర్యలతో పోలీసింగ్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆదివారం చేబ్రోలు, పొన్నూరు రూరల్, పొన్నూరు టౌన్, పాత గుంటూరు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి సమయాల్లో గస్తీ కోసం ఎన్ని బీట్లు వేసి, ఎంతమంది పోలీస్ సిబ్బందిని గస్తీ కోసం కేటాయించారు...?, వారు ఏయే సమయాల్లో ఏయే ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తున్నారు....?, గస్తీ తిరిగే సమయంలో వారు ఏయే అంశాలను పరిశీలిస్తున్నారు...? వంటి పలు అంశాల గురించి ఆయా పోలీస్ స్టేషన్లకు సంబంధించిన పోలీస్ అధికారులతో చర్చించారు. గస్తీ తిరిగే సమయంలో అర్ధరాత్రిలో ఎవరైనా అనవసరంగా రోడ్లపై తిరుగుతుంటే వారికి సరైన కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. మరలా అనవసరంగా అర్ధరాత్రి రోడ్లపై తిరిగితే వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలన్నారు. గస్తీ తిరిగే సిబ్బంది తప్పనిసరిగా అనుమానితుల వివరాలు, వేలిముద్రలు సేకరించి, వాటిని నేరస్తుల జాబితాతో పోల్చుకుని దొంగలను కనిపెట్టాలని సూచించారు. అనవసరంగా యువకులు, విద్యార్థులు పార్టీలు, జన్మదిన వేడుకలు అంటూ అర్ధరాత్రి రోడ్లపై సంచరిస్తూ ఉంటే వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. వారి వాహనాలను సీజ్ చేసి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్ధరాత్రి సమయాల్లో బడ్డీకొట్టులు, చిల్లర దుకాణాలు తెరవకుండా తగిన ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. పోలీసుల ఆదేశాలు పాటించని వారిపై కేసులు నమోదు చేసి, తగిన కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు

**చేబ్రోలులో ఇలా...**

చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని నారా కోడూరు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద, నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బుడంపాడు గ్రామ మెయిన్ రోడ్డు వద్ద, పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగడిగుంట అమ్మవారి ఆలయం వద్ద పలువురు యువకులు అనవసరంగా రోడ్లపై గుంపులుగా గుమిగూడగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించి, వారికి తగిన కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేసారు. అదే విధంగా పొన్నూరు రూరల్, పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్లను సందర్శించి, పరిసరాలను పరిశీలించి, ఆవరణలో కొన్ని సంవత్సరాలుగా వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను చట్ట పరిధిలో సంబంధిత శాఖల సమన్వయంతో వాహన యజమానులకు అప్పగించడం లేదా వేలం పాట నిర్వహించడం లాంటి చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు

**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం...**

జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక శక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టీ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహించే విధంగా జోన్ ఇంచార్జ్, సబ్ డివిజన్ నైట్ రౌండ్స్ ఇన్చార్జి, డిస్టిక్ నైట్ రౌండ్స్ ఇన్చార్జి పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిత ఉండాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఎ .హనుమంతు , తెనాలి డిఎస్పి జనార్ధన్ రావు, పొన్నూరు పట్టణ సీఐ రవి, చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ, పొన్నూరు ఎస్సై కిరణ్ లు ఉన్నారు.

## ఖురాన్ చదివే విద్యార్థులకు కాంపిటీషన్

**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా స్థాయిలో హదియా మోరల్ మదర్స ఆధ్వర్యంలో ఖురాన్ చదివే విద్యార్థులకు కాంపిటేషన్ ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మౌలానా షాహిన్షా నంద్యాల, ముఫ్తి మహమ్మద్ సాహెబ్ మరియు గుంటూరు, పల్నాడు,విజయవాడ జిల్లాల మత గురువులు పాల్గొన్నారు. పిడుగురాళ్ల మండలం మొదటి బహుమతి మాచవరం మండలం ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు . ప్రతిభ చూపించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. మాచవరం ముస్లిం యూత్ ఆధ్వర్యంలో విచ్చేసిన అతిధులకు మరియు విద్యార్థులకు విందు ఏర్పాటు చేశారు.




# అన్నదాతల ఆర్తనాదాలు





**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం కనుముల చెరువు గ్రామంలో శనివారం సాయంత్రం పడిన భారీ అకాల వర్షాలకు వరి పంట వరి ధాన్యం వరి కుప్పలు వర్షానికి పూర్తిస్థాయిలో దెబ్బ తినడంతో తడిచి రైతు తీరని నష్టం వాటిల్లింది ఈ అకాల వర్షాలు పడటం వల్ల రైతులు బాగా నష్టపోతున్నారు ఇలాంటి నష్టాలు అరికట్టాలంటే నష్టమైన పంటకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహార అందించి అన్నదాతలు నాదుకో వాల్సిందిగా అన్నదాతలు కోరుతున్నారు.

# విగ్రహాల తొలగింపుతో.. తీవ్ర ఉద్రిక్తత



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో విగ్రహాల తొలగింపులో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. మున్సిపల్ అధికారులు మేరీ మాత విగ్రహ తొలగింపును స్థానికులు అడ్డుకున్నారు. దీంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకి చేరుకోవడంతో పోలీసులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. సేకరించిన వివరాల ప్రకారం కాలనీలోని 8వ లైనులో శనివారం రాత్రి స్థానికులు కొందరు మేరిమాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాల్వకట్ట వెంబడి దిమ్మె ఏర్పాటు చేసి మేరిమాత విగ్రహం ఏర్పాటు చేయడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేయగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు, ఎస్ఐ ప్రకాశరావు సిబ్బందితో సహా అక్కడకు చేరుకుని మేరీమాత విగ్రహాన్ని తొలగింపజేసే ప్రయత్నం చేయడంతో స్థానికులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులకు స్థానికుల మధ్య తీవ్ర ఘర్షణతో పాటు తోపులాట జరిగింది. పరిస్థితి అదుపుతప్పు తుండటంతో సిఐ రమేష్‌బాబు స్వల్ప లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. తమకు ఎదురుతిరుగుతున్న కొందరిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. చివరికి ఉద్రిక్తతల మధ్యనే మేరీమాత విగ్రహాన్ని తొలగించి దిమ్మెను ధ్వంసం చేశారు. దీంతో స్థానికులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న అంకమ్మతల్లి గుడి ఎంతో కాలంగా ఉందని, దానిని తొలగించకుండా తాము ఏర్పాటు చేసుకున్న విగ్రహాన్ని తొలగించారంటూ ఆందోళనకు దిగారు. దీంతో పోలీసుల సమక్షంలోనే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వేప చెట్టుతో సహా ఉన్న అంకమ్మతల్లి మందిరాన్ని కూడా ప్రొక్లెయిన్‌తో తొలగించి వేశారు. దీంతో స్థానికంగా అక్కడ పూజలు నిర్వహించుకునే వారు కూడా ఆందోళనకు దిగారు. 20 ఏళ్లకు పైగా ఇక్కడ అంకమ్మతల్లికి పూజలు చేసుకుంటున్నామని ఉన్నఫళంగా ఇప్పుడు తొలగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు మేరిమాత విగ్రహం, ఇటు అంకమ్మతల్లి మందిరం రెండూ తొలగించడంతో ఇరు పక్షాల వారు పోటాపోటీగా ఆందోళనలు చేశారు. పోలీసులకు, స్థానికులకు తీవ్ర వాదోపవాదాలు జరగడంతో పాటు తోపులాట జరిగింది. పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో పాటు తోపులాటల్లో పలువురు గాయపడి సొమ్మసిల్లి పడిపోయారు. తోపులాట ఘర్షణలో త్రీ టౌన్ సిఐ రమేష్‌బాబు మెడ భాగంలో స్వల్ప గాయాలయ్యాయి. రెండు విగ్రహాలను తొలగించిన అనంతరం మున్సిపల్ అధికారులు, పోలీసులు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా స్థానికులు పోలీసులు, మున్సిపల్ అధికారుల చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## నగరంపాలెం సిఐగా నజీర్ బేగ్ బాధ్యతలు స్వీకరణ



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరులోని ప్రధాన పోలీస్ స్టేషన్ లలో ఒకటైన నగరం పాలెం పోలీస్ స్టేషన్ కు సిఐ గా ఎం నజీర్ బేగ్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన పల్నాడు జిల్లా సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ, బొల్లాపల్లి లో ఎస్ ఐ గా పని చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎం నజీర్ బేగ్ మాట్లాడుతూ 2009 లో ఎస్ఐగా విధుల్లో చేరానని పేర్కొన్నారు. అలాగే 2021లో ప్రమోషన్ భాగంగా సిఐ గా విధులలో చేరానని తొలి పోస్టింగ్ రేపల్లె సిఐగా పని చేసినట్లు తెలిపారు. నగరం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రైమ్ రేటును తగ్గించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అదే విధంగా అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ మెరుగైన పనితీరుతో ముందుకు వెళ్తానని సిఐ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో శనివారం విలేకరులతో తెలిపారు.

# సాంస్కృతిక పునర్వికాసం అవసరం

**- పెనుగొండ లక్ష్మీనారాయణ, అరసం జాతీయ అధ్యక్షులు**




**గుంటూరు మేజర్ న్యూస్ :** భారత సమాజంలో సాంస్కృతిక పునర్జీవనం, పునర్వికాసం నేడు ఎంతైనా అవసరం ఉందని అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకోబోతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈనెల 22వ తేదీ ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన పెనుగొండ లక్ష్మీనారాయణ అభినందన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ కులాలు, మతాలు, అసమానతలు, విద్వేషాలు లేని సమాజాన్ని సాధించుకున్న రోజున గురజాడ, శ్రీశ్రీ, గుర్రం జాషువా ల సాహిత్యం చదివే అవసరం ఉండదన్నారు. ప్రజలు పఠనా శక్తిని పెంచుకోవాలని, అద్భుతమైన తెలుగు సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేస్తూ సమాజ చైతన్యానికి తోడ్పడాలన్నారు. రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న సామ్యవాద, లౌకిక వాదాలకు తూట్లు పొడుస్తూ కషాయీకరణ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సాహితీవేత్తలపై దాడులు చేస్తూ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని వివరించారు. తన తల్లిదండ్రులు తనను అత్యంత ప్రజాస్వామ్యంగా పెంచారని, నేడు తనకు లభిస్తున్న పురస్కారం అరసం సంస్థకే దక్కుతుందని కృతజ్ఞత తెలిపారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ గత 50 సంవత్సరాలుగా అందిస్తున్న సాహిత్యం సమాజ మలుపులో కీలక పాత్ర పోషించిందన్నారు. సభకు అధ్యక్షత వహించిన వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ కథా ప్రేమికుడని, నిర్మోహమాట విమర్శకులని అన్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ విమర్శ వ్యాసాలు దీపిక కు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి ప్రొఫెసర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు ప్రసంగిస్తూ సాహిత్యానికి రచ్చబండ, వేల మిత్రులకు అండ, మా పెనుగొండ అని వారి సాహితీ సేవలను కొనియాడారు. పెనుగొండ వారి స్నేహభావంతో పూర్తిగా ప్రభావితమైన వ్యక్తినని తన అనుభవాలను పంచుకున్నారు. ఫోటోజనిక్ మెమొరీ పెనుగొండ లక్ష్మీనారాయణకు కలిగిన అద్భుత వరమని తెలిపారు. అరసం రాష్ట్ర కార్యదర్శి కె. శరత్ చంద్ర ప్రసంగిస్తూ అరసంలో సామాన్య సభ్యునిగా చేరి, 50 సంవత్సరాలు పయనించి జాతీయ అధ్యక్షులుగా ఎంపిక కావటం, నేడు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సాధించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ వి. సింగారావు, డాక్టర్ సూర్యదేవర రవికుమార్, కాట్రగడ్డ దయానంద్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్. చలపతి రావు, రచయిత సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి, సీనియర్ న్యాయవాది గూడవల్లి నాగేశ్వరరావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణకు శాలువా కప్పి, మెమెంటో అందించి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్:-** తలకాయ శాఖా గ్రంథాలయం, గ్రంథాలయాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాస రామానుజన్ 137 వ,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి



**కారంపూడి మేజర్ న్యూస్ :** చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆదివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కారంపూడి మండలం పేటసన్నిగండ్ల గ్రామం లో చప్పిడి సురేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపం ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఏర్పాటు చేసిన చప్పిడి వెంకయ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కళ్యాణ మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పేటసన్నిగండ్ల గ్రామ ప్రజలకు కళ్యాణ్ మండపం అనేది గొప్ప వరం అని ఆయన అన్నారు. గ్రామ ప్రజల శుభకార్యాలు చేసుకునేందుకు.. ఇబ్బంది పడకుండా ఉండేందుకే చప్పిడి సురేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చప్పిడి వెంకయ్య కళ్యాణమండపం నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామ ప్రజలు అందరూ పార్టీలకు అతీతంగా కళ్యాణ మండపాన్ని వినియోగించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో చప్పిడి బ్రదర్స్, చప్పిడి రాము, పంగులూరి.అంజయ్య, పంగులూరి.పుల్లయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, బొల్లినేని శ్రీనివాసరావు, భూసా రామాంజనేయులు, తోడేటి రాజేశ్వరి, వెంకయ్య, గాడిపత్రి పూర్ణయ్య,చావా. వీరాంజనేయులు, నాగులు నాయక్, నాగవరపు రాముడు, అజయ్, దొడ్డ వెంకటనారాయణ, సర్పంగ్ నాగేశ్వరరావు, సంబూరి సైదారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జూలకంటి



**కారంపూడి మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన మాచర్ల నియోజకవర్గ లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొని.. కారంపూడి మండలం పేట సన్నిగండ్ల గ్రామంలోని చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపంలో ఆదివారం 21 మంది లబ్ధిదారులకు రూ. 37 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందిన వారు తమ ఆరోగ్యాన్ని భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొండలు ఎక్కుతూ.. గుట్టలు దాటుకుంటూ..

**అడవి బిడ్డల సమస్యలు వింటూ.. అధికారులకు పరిష్కారాలు సూచిస్తూ.. గిరిజనంతో మమేకం అయిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కొండలు ఎక్కారు.. గుట్టలు దాటారు.. పచ్చటి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ.. గిరిజనం చెంతకు వెళ్లారు. గిరిపుత్రుల కష్టాలను వారి మాటల్లోనే విన్నారు.. ఎప్పటికప్పుడు అధికారులకు పరిష్కార మార్గాలు సూచిస్తూ.. ఆదేశాలు జారీ చేస్తూ.. అడవి బిడ్డలకు అండగా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ . గిరిజన ప్రాంతాల్లో డోలీ కష్టాలు తీర్చేందుకు నూతన రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు ఉత్తరాంధ్ర ఏజెన్సీలో పర్యటిస్తున్న పవన్, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండల పరిధిలోని గిరిజన గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. వాహనం వెళ్లే వీలు లేని కొండ ప్రాంతాలకు కాలినడకన ఎక్కారు. రూ. ఐదున్నర కోట్లతో నూతనంగా రహదారి నిర్మిస్తున్న అనంతగిరి మండలం, గుమ్మంతి గ్రామం వైపు సుమారు మూడు కిలోమీటర్ల మేర రాళ్లు గుట్టల్లో నడిచారు. తమ కోసం వచ్చిన ఉపముఖ్యమంత్రికు గుమ్మంతి గ్రామ మహిళలు ఎదురొచ్చి వారి గిరిజన ఆచార సంప్రదాయాలతో స్వాగతించారు. ఏజెన్సీలో పండే పూలు, ఆకులతో తయారు చేసిన పుష్ప గుచ్చాలు అందించారు. తన కోసం గిరిజన మహిళలు తెచ్చిన ప్రతి పుష్పగుచ్చాన్ని స్వీకరించి, పేరు పేరునా వారికి పలుకరించి ఉత్సాహ పరిచారు.

**మా దేవుడు మీరంటూ గిరిపుత్రుల జేజేలు**

కాలి నడకన వెళ్లేందుకు కూడా వీలు లేని తమ గ్రామానికి రోడ్డు మంజూరు చేసి, పనులు ప్రారంభించేందుకు వచ్చిన పవన్ ని మా దేవుడు మీరు సర్ అంటూ గిరిజన మహిళలు జేజేలు పలికారు. స్వతంత్ర భారత చరిత్రలో తమ గ్రామాలకు వచ్చిన మొట్టమొదటి నాయకుడు మీరంటూ కొనియాడారు. గిరిజన దేవతల జాతర్లలో పాడే పాటలు పాడుతూ.. పసుపు కలిపిన బియ్యాన్ని నుదుటిన దిద్దారు. తమ గ్రామాన్ని డోలీ మోతలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. జీవితకాలం మీరు రుణపడి ఉంటామంటూ గిరిజన మహిళలు కొబ్బరికాయ కొట్టేందుకు ప్రయత్నించగా సున్నితంగా తిరస్కరించారు. మా ఇళ్ళలో మీ ఫోటో పెట్టుకుంటామని చెప్పారు. గిరిజన డప్పు కళాకారులు డప్పులు కొడుతూ ఆహ్వానం పలుకగా, వారితో ఫోటోలు దిగి ఉత్సాహపరిచారు.

**సమస్యలు చెప్పుకొన్న గిరిజనం**

గిరి శిఖర గ్రామాల ప్రజలు తమ సమస్యలను పవన్ కళ్యాణ్ కి చెప్పుకున్నారు. రోడ్డు నిర్మాణంతో తమ సమస్యలు సగం తీరినట్టేనని చెప్పారు. అయితే గూడెల్లో ఇళ్లు మంజూరు అయినా ఫారెస్టు పట్టాల సమస్య కారణంగా ఇళ్లు కట్టుకోలేకపోతున్నామని చెప్పారు. రోడ్లతోపాటు తాగు నీటికి ఇబ్బందులు ఉన్నాయని కొండపై గ్రామాల ప్రజలు డిప్యూటీ సీఎం కి తెలిపారు. వాజంకి గ్రామంలో 2014లో ఇళ్లు మంజూరు అయ్యాయని, అటవీ అనుమతులు లేక నిర్మాణానికి తెచ్చిన రేకులు పాడయ్యాయని మరో గిరిజనుడు వాపోయారు. మా గ్రామంలో మట్టి రోడ్డు కూడా లేదు అంటూ కొండ శిఖర గ్రామం అయిన మద్రేవులకు చెందిన వెంకటేశ్వర్లు పాత్రుడు అనే గిరిజనుడు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరించాలని కలెక్టర్ తోపాటు అటవీ అధికారులక పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పాడేరు డివిజన్ మొత్తం ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయో పరిశీలన చేసి అన్నింటికీ ఒకేసారి పట్టాలు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**గిరిజనుల హక్కులు కోల్పోకుండా ఉపాధి అవకాశాలు : పవన్ కళ్యాణ్**

అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడాలి.. ఆదాయం రావాలి.. అదే సమయంలో అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు వారి హక్కులు కోల్పోకుండా అభివృద్ధి చెందే మార్గాలు అన్వేషిస్తాము. పర్యాటక అభివృద్ధి ద్వారా గిరిజనులకు అదనపు ఆదాయం వచ్చే ఏర్పాటు చేస్తాం. గిరిజనులు గంజాయి పండించడం, రవాణా వైపు వెళ్లకుండా యువత అవగాహన కల్పించాలి. విదేశాల నుంచి పర్యాటకులు మీ గూడెల్లోకి వచ్చే విధంగా ప్రణాళికులు రూపొందిస్తాం.. మీ గూడెంలోనే మీకు ఆదాయం లభించే విధంగా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం అప్పులు చేయడం మినహా అభివృద్ధి చేయలేదు. ప్రజల సమస్యలు పరిష్కరించలేదు. 2008లో ఆదిలాబాద్ తాండాల్లో నీటి సమస్య నా దృష్టికి వచ్చినప్పుడు సొంత డబ్బుతో ఆ సమస్యను పరిష్కరించా. ఈ రోజు ప్రభుత్వంలో ఉన్నాం. శాయశక్తులా కృషి చేసి మీ సమస్యలు తీరుస్తాం. చాలా గిరిజన గ్రామాల్లో డోలీ మోతలు ఉన్నాయని గౌరవ ముఖ్యమంత్రి గారికి చెబితే తక్షణం రూ. 49 కోట్లు ఇచ్చారు. సమస్య అధికంగా ఉన్న చోట ఆ నిధులతో రోడ్లు వేస్తున్నాం. మరో 450 పంచాయతీలు ఉన్నాయి. సమీపంలో జూనియర్ కాలేజీ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటామ'ని అన్నారు.

# కొన్ని బ్రాండ్ల మద్యం ధరలు తగ్గింపు..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఏపీలో కొత్త సంవత్సరం వేళ మందు బాబులకు మంచి కిక్కు ఇచ్చే వార్త. మద్యం కంపెనీలు మరి కొన్ని ఏపీలో ధరలు తగ్గించేందుకు నిర్ణయించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే అందిస్తామని హామీ ఇచ్చింది. కొత్త మద్యం పాలసీ మేరకు కొత్తగా మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. ధరల విషయంలోనూ వస్తున్న ఫిర్యాదు లతో ప్రభుత్వం అలర్ట్ అయింది. కొద్ది రోజుల క్రితం మూడు కంపెనీలు ధరలు తగ్గించగా.. తాజాగా మరో 11 కంపెనీలు తమ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి.

**ధరల తగ్గిస్తూ నిర్ణయం**

ఏపీలో మద్యం ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన సమయం నుంచి అనేక అంశాలు తెర మీదకు వచ్చాయి. అధిక ధరలు, బెల్టు షాపుల నిర్వహణ పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. వీటిని నియంత్రించేందుకు మద్యం దుకాణాలకు హెచ్చరికలు చేసింది. అధిక ధరలకు విక్రయించినా, బెల్టు షాపులను ప్రోత్సహించినట్లు గుర్తిస్తే తొలి సారిగా జరిమానా, ఆ తరువాత లైసెన్సు రద్దు చేస్తామని స్పష్టం చేసింది. అటు మద్యం విక్రయాలను ఎక్సైజ్ శాఖ గమనిస్తోంది. అదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం బెల్టు షాపుల పైన అలర్ట్ అయింది.

**రూ 30 వరకు తగ్గింపు**

ఇక, గత ప్రభుత్వంలో దూరమైన బ్రాండెడ్ మద్యం ప్రస్తుతం ఏపీలో అందుబాటులోకి వచ్చింది. రూ 99 కే క్వార్టర్ మద్యం అందిస్తామని గతంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ లో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తున్నార నే ఫిర్యాదులు ఉన్నాయి. ధరలు తగ్గింపు విషయంలో ప్రభుత్వం లిక్కర్ కంపెనీలతో వరుసగా చర్చలు చేసింది. కొద్ది రోజుల క్రితం మూడు కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పుడు మరో 11 కంపెనీలు తాము అందించే మద్యం ధరల ఎమ్మార్పీ దాదాపు రూ 30 మేర తగ్గిస్తున్నట్లు ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి.

**కొత్త రేట్లు ఇలా..!!**
**ఇక మందుబాబులు హ్యాపీనా..**

**మద్యం తాజా ధరలు**

దీంతో, ఏపీలో పలు రకాల మద్యం ధరలు తగ్గుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కు తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కు తగ్గించారు. రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210 తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కు తగ్గించారు. యాంటిక్విటి బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ. 1600 నుంచి రూ.1400 తగ్గించారు. ఇప్పుడు మరిన్ని కంపెనీలు మద్యం ధరలు ముందుకు రావటంతో వాటి ఉత్పత్తుల ధరలను ఖరారు చేసారు. ప్రతీ దుకాణం వద్ద ధరల పట్టిక ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.

## డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు అరెస్ట్




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర డిప్యూటీ మేయర్, తాడికొండ సమన్వయకర్త, గుంటూరు నగర అధ్యక్షుడు డైమండ్ బాబును దళిత నాయకుడు అన్న కారణం చేత పట్టాభిపురం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినట్లు పార్టీ వర్గాలు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపాయి. న్యాయం చేయవలసిన పోలీసువారే సరైన కారణం చెప్పకుండా అక్రమా అరెస్టులకు పాల్పడుతుండడం శోచనీయమన్నారు.

## దేశ రాజధాని దిల్లీలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెదేపా చరిత్రలో తొలిసారిగా దేశ రాజధాని దిల్లీలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సదరన్ ట్రావెల్స్ అధినేత ఆలపాటి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జన్‌పథ్ రోడ్డులో నేతలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 'టుగెదర్ ప్రోగ్రెస్, టుగెదర్ విత్ టీడీపీ' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దిల్లీలోని తెలుగు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్క రోజులోనే దాదాపు 500 మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే దాదాపు 76 లక్షలకు పైగా సభ్యత్వాలతో తెలుగు దేశం పార్టీ సరికొత్త రికార్డు సాధించిందని ఆ పార్టీ నేతలు తెలిపారు.

# షరతులు వర్తిస్తాయంటున్న ప్రపంచ బ్యాంక్ ..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ప్రపంచ బ్యాంక్ రుణాలతో ఈ రకమైన పక్కా విధానం అయితే ఉంటుంది. బ్యాంకులకే బ్యాక్ ప్రపంచ బ్యాంక్. రుణాలు అంత సులువుగా ఇవ్వరు. ఇచ్చాక కూడా కడిషన్లు ఖండితంగా పెడతారు. వాటిని పాటించినట్లు అయితేనే తరువాత విడత రుణం రిలీజ్ చేస్తారు. ప్రపంచ బ్యాంక్ రుణాలతో ఈ రకమైన పక్కా విధానం అయితే ఉంటుంద. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలన్నది టీడీపీ కూటమి ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం నిధులను వచ్చిన వెంటనే సేకరించే పనిలో పడింది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి సహకరించిన టీడీపీ దానికి ప్రతిఫలంగా అభివృద్ధినే కోరుకుంటోంది. టీడీపీ ఏపీకి మంచి రాజధాని అందించాలని తద్వారా తన పేరుని చరిత్రలో నిలుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తపిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రం పూచీకత్తుతో ప్రపంచ బ్యాంక్, అలాగే ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ రుణాన్ని అందించేందుకు ముందుకు వచ్చాయి. ఈ రెండు కలిపి మొత్తం 15 వేల కోట్ల రూపాయల రుణాన్ని అమరావతి కోసం అందించనున్నాయి. ఇక ఇందులో ప్రపంచ బ్యాంకు రుణం వాటా 6,796 కోట్ల రూపాయలుగా ఉంటే ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ రుణం వాటా 6,796 కోట్ల రూపాయల వాటాగా ఉంది ఇక ఈ రుణాన్ని మొత్తం ఒకేసారి రిలీజ్ చేయరు. ఏడాదికి రెండు విడతలు కింద అంటే ప్రతీ ఆరు మాసాలకు ఒక విడతగా రిలీజ్ చేస్తారు. అలా మూడేళ్ల పాటు ఈ రుణం రిలీజ్ అవుతుంది. ఇందులో ఆరు నెలల తొలి విడత నిధులుగా ప్రపంచ బ్యాక్ పెద్దలు 348.33 కోట్ల రూపాయలను జనవరి నెలలో రిలీజ్ చేస్తారు. ఇక ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ సైతం 348.33 కోట్ల రూపాయల నిధులు రిలీజ్ మొదటి విడతగా జనవరిలోనే రిలీజ్ చేస్తుంది. అంటే కొత్త ఏడాది వస్తూనే ఈ రెండు రుణాలకు సంబంధించి తొలి విడతగా 696.66 కోట్ల రూపాయలు రిలీజ్ అవుతాయి అన్న మాట.అదే సమయంలో ప్రపంచ బ్యాంక్ అధికారులు తాము ఇచ్చిన రుణానికి సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారు అని అంటున్నారు. ఆయా పనుల తీరు మీద పూర్తి స్థాయిలో సంతృప్తి చెందితేనే తరువాత విడత నిధులను రిలీజ్ చేస్తారు అన్న మాట. ఈ విధంగా తన యాక్షన్ ప్లాన్ ని రెడీ చేసుకోవాలని ఈ రెండు బ్యాంకులూ కూడా స్పష్టం చెసినట్లుగా తెలుస్తోంది. అభ్యంతరాలు కనుక ప్రపంచ బ్యాంక్ నుంచి వ్యక్తం అయితే తరువాత నిధుల విడుదల అన్నది కొంత ఇబ్బంది అవుతుంది. అంటే ప్లాన్ ప్రకారం తాము ఇచ్చిన రుణ నిధులతో ఆరు నెలల కాలంలో ఏ పనులు చేపట్టారో ముందుగా తెలియ చేసి వాటిని చూపించాల్సి ఉంటుందన్న మాట. ఈ విధంగా షరతులు ఉండడం వల్లనే సీఆర్డీయే ఒక సమగ్రమైన ప్లాన్ తోనే ముందుకు వెళ్తోంది. టెండర్ల ప్రక్రియను కూడా వేగవంతం చేసి తొలి ఆరు నెలల కాలంలో చేపట్టబోయే పనులకు డివిజన్ గా చేసుకుంటోంది. ఇక ప్రపంచ బ్యాక్, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకుల మరో షరతు ఏంటి అంటే తీసుకున్న రుణాలను పూర్తిగా వాటికే వెచ్చించాలని కోరడం. ఈ విధంగా ప్రపంచ బ్యాంక్ అధికారుల బృందం పూర్తి పర్యవేక్షణలో అమరావతి రాజధాని నిర్మాణం పనులు జరుగుతాయన్న మాట. 2025 జనవరి లో తొలి విడతో మొదలెడితే 2027 రెండవ అర్ధ భాగంలో చివరి విడత రుణ సాయం అందుతుంది అన్న మాట. మూడేళ్ల వ్యవధిలో ఈ రుణాలకు సంబంధించి సీఆర్డీయే అమరావతికి సంబంధించిన పూర్తి నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంటుంది.

# 26న వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలో కల్చరల్ నైట్



**గుంటూరు మేజర్ న్యూస్ :** సలాం నమస్తే గుంటూరు సొసైటీ ఫౌండర్ డాక్టర్ షేక్.షమా సుల్తానా, ఆధ్వర్యంలో గుంటూరు పొన్నూరు రోడ్డు లో ఉన్న ఎం కన్వెన్షన్ హాల్లో గుంటూరు ఘాట్ టాలెంట్ షో కాంపిటీషన్స్, సింగింగ్, డాన్స్, స్టాండ్ అప్ కామెడీ, మ్యాజిక్ షో, మ్యూజికల్ ఇంస్ట్రుమెంట్స్,ఫ్యాషన్ షో, మేహేంది,పోయెట్రీ, ఫన్నీ ఆర్ మెసేజ్ ఓరియెంటెడ్ స్కిట్ లాంటి పోటీలను ప్రారంభించడం జరిగింది. ముఖ్య అధితి గా డాక్టర్ సలాం, ఈ కార్యక్రమం లో షేక్.కరీం,మేనేజర్ నాగేశ్వరావు,కోవిడ్ ఫైటర్స్ అల్లాబక్షు ,తదితరులు పాల్గొన్నారు సలాం నమస్తే గుంటూరు సొసైటీ ఫౌండర్ డాక్టర్ షామా సుల్తానా, మీడియా సమావేశంలో మాట్లాడుతూ గుంటూరు పొన్నూరు రోడ్డు లో ఉన్న ఎం కన్వెన్షన్ హాల్ లో గుంటూరు ఘాట్ టాలెంట్ షో గ్రాండ్ ఫినాలి పోటీలను సలాం నమస్తే గుంటూరు సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 22వ తేదీ తో ఘనంగా పూర్తి చేసుకోవడం జరిగింది అదేవిదంగా డిసెంబర్ 26వ తేదీన గురువారం సాయంత్రం 5:00 గంటల నుండి వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలో సలాం నమస్తే గుంటూరు సొసైటీ ఇనాగరేషన్ జి జి టి అవార్డ్స్ టిఎఫ్ ఐ సెలబ్రిటీస్ తో కల్చరల్ నైట్ గుంటూరు గాట్ టాలెంట్ షో లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ఇచ్చేటటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ

## జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) ను ఈ సోమవారం నుండి మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ , మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారుజ ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ ,మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ.ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# వైసీపీ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన కూటమి పార్టీ నాయకులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఐదేళ్లు రౌడీయిజం, హత్యలు, సెటిల్‌మెంట్‌లతో వినుకొండలో భయోత్పాతం సృష్టించిన వైకాపా నేతలు కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు తెలుగుదేశం, భాజపా, జనసేన నాయకులు. ఒళ్లు దగ్గరపెట్టుకోవడంతో పాటు వాళ్లు చేసిన అరాచకాలపై త్వరలోనే సమాధానాలు చెప్పడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. వినుకొండలో వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలను కూటమి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం వినుకొండలో జరిగిన మీడియా సమావేశంలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి యార్లగడ్డ లెనిన్, జనసేన సమన్వయకర్త నాగశ్రీను రాయల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్‌ఖాన్ వైసీపీ విమర్శలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**యార్లగడ్డ లెనిన్**

వైసీపీ నాయకులు ముందుగా వాళ్ల సంగతేంటో వాళ్లు చూసుకోవాలి. వాళ్లు చేసిన దందాలు ఎన్నో.. పోలీస్ స్టేషన్లను సెటిల్‌మెంట్ కేంద్రాలుగా మార్చుకున్నారు. వాళ్లొచ్చి కూటమి నేతల్ని బెదిరించడమా? ఎవరి సంగతి ఎవరు తేల్చుతారు? మార్కాపురం రోడ్డులో లారీ పేరిట దందా చేసి దోచుకున్నది నిజం కాదా? వైసీపీ పాలనలో పల్నాడులో లెక్కలేనన్ని హత్యలు చేశారు. వినుకొండ నియోజకవర్గం రావులాపురంలో బీసీ వ్యక్తి జల్లయ్యను దారుణంగా హత్య చేశారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్యను చంపేశారు. భాజపా నాయకుడు మేడం రమేష్‌పై దాడి చేసి చంపాలని చూశారు. ఆ కేసులో వైకాపా ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా సంబంధం ఉంది. అవన్నీ త్వరలోనే బయటకు వస్తాయి. సీఐడీ దర్యాప్తు కూడా జరగబోతోంది. ఒక మాజీ ఎమ్మెల్యే పోలీస్‌స్టేషన్ నుంచి వీడియో కాల్ చేసి స్థలం విషయంలో బెదిరించడం కంటే దారుణం ఉంటుందా? లెక్కలేనన్నీ భూకబ్జాలు చేశారు. సర్వే నంబర్లు టాంపర్ చేశారు. మార్కాపురం రోడ్డులో కోట్ల విలువైన భూమి విషయంలో బెదిరించి కమీషన్లు తీసుకున్నారు. వాళ్లందరికీ కూడా టైమ్ దగ్గర పడుతోంది. అయిదేళ్ల వైకాపా పాలనలో జర్నలిస్టులను కూడా బెదిరించారు. నోరునొక్కారు. 2029 వరకు జమిలీ ఎన్నికలు వచ్చే ప్రసక్తి లేదు.

**జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్**

జగన్ పుట్టినరోజు వేడుకలు కూడా జరుపుకోలేని స్థితిలో వైసీపీ నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారు. కూటమి నాయకులు పోలీస్‌స్టేషన్లలో దందాలు చేస్తున్నారన్న మాటను దమ్ము ఉంటే నిరూపించాలి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీస్‌స్టేషన్లలో 6 నెలల ఫుటేజీ తీసుకొస్తామని, ఆ పార్టీ నాయకులు కూడా 5 ఏళ్ల ఫుటేజీ తీసుకురావాలి. వైసీపీ వాళ్లలా అక్రమ కేసులు పెట్టడానికి వీల్లేదని, అందరిని సమానంగా చూద్దామనే ఎమ్మెల్యే జీవీ ఎప్పుడూ చెబుతు ంటారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తరఫున 5 వార్డులకు పోటీపడితే నాటి ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి ఫోన్ చేసి ప్రాణాలు తీస్తామని బెదిరించి నామినేషన్లు ఉపసంహరణ చేసుకునేలా చేశారు. అది వైకాపా సంస్కృతి. వైసీపీ పాలనలో వినుకొండలో ఎక్కడ చూసినా గంజాయి, గుట్కా దొరికింది. ఎన్డీఏ ప్రభుత్వంలో ఆ పేరు వినిపించకుండా చేశారు. ఏనుగుపాలెంలో పంచాయతీ ఎన్నికల సమయంలో అప్పటి ఎస్సై వెంకట్రావు ఎలా ప్రవర్తించారో మరిచిపోతే ఎలా? భయపెట్టి ఎన్నికలు చేశారు. నామినేషన్లు వేయకుండా బెదిరించి ఎన్నికలు చేసుకున్నా రు. వైసీపీని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా విశ్వసించడం లేదని, కేవలం ఆ పార్టీ శ్రేణులను కాపాడుకోవడం కోసమో కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు.

**టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్**

జగన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో వైసీపీ పార్టీకి చెందిన కొంతమంది న్యాయవాదులు అనుచితమైన వ్యాఖ్యలు చేశారని, వాటిని కూటమి ప్రభుత్వం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయూబ్‌ఖాన్ తెలిపారు. మాపై విమర్శలు చేసేముందు వైసీపీ 151 సీట్ల నుంచి 11 స్థానాలకు దిగజారిందో కారణాలు తెలుసుకోవాలని, ప్రజల్లో నమ్మకాన్ని ఎందుకు కోల్పోయారో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. అది తెలుసుకోకుండా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడు ఉన్నప్పుడు విచ్చలవిడిగా గంజాయి రవాణా జరిగిందన్నారు. చదువుకునే పిల్లలు ఎంతోమంది గంజాయికి బానిసలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడెక్కడ భూఆక్రమణలు చేశారో వినుకొండ ప్రజంలదరికీ తెలుసన్నారు. వినుకొండలో ఎలాంటి అన్యాయాలు, అక్రమాలు, భూదందాలు జరగడానికి వీల్లేదని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు.

## పాస్టర్లకు నూతన వస్త్రాలు బహూకరణ చేసిన ఎమ్మెల్యే జూలకంటి



**కారంపూడి మేజర్ న్యూస్ :** క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని కారంపూడి మండలం లోని అన్ని సంఘాల పాస్టర్ల దంపతులకు పేట సన్నిగండ్ల గ్రామంలోని చప్పిడి వెంకయ్య కళ్యాణమండపంలో ఆదివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొత్త వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్లకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, చప్పిడి రాము, ఉన్నం. లక్ష్మీనారాయణ, బుల్లినేడి శ్రీనివాసరావు , బూస రామాంజనేయులు, తోడేటి రాజేశ్వరి. వెంకయ్య, నాగుల నాయక్ గాడి పత్రి పూర్ణయ్య, చావా వీరాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టిడిపి నేతలు



**కారంపూడి మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గ్రామ సర్పంచ్ సరస్వతి బాయ్ – బాలు నాయక్ అన్నారు. స్థానిక కారంపూడి పట్టణంలోని ముదిరాజుల బజార్ రూ. 10 లక్షలతో మంజూరైన సీ.సీ రోడ్డులో భాగమైన పనులను ఆదివారం టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించి ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. రూ. 10లక్షతో ముదిరాజుల బజార్ రోడ్డు ను మంజురు చేయించిన ఎమ్మెల్యే ఎంపీపీకి , గ్రామ సర్పంచ్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరి.అంజయ్య, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఎస్ పీ ఆర్ కృష్ణ, కాసుల శంకర్, కర్నాటి మహేష్, నారాయణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**మాచర్ల, ప్రతినిధి మేజర్ న్యూస్:** విజయపురిసౌత్లోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను దొండపాటి జోసెఫ్ కుమారుడు దొండపాటి సునందన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దైవ సేవకులు రెవరెండ్ జయరావు అధ్యక్షత వహించగా రెవరెండ్ లాజరస్ పలువురు భక్తులకు దైవ సందేశం అందించారు. దైవసందేశం అనంతరం క్యాండిల్స్ తో జీసస్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే పలువురు జీసస్ కు సంబంధించిన పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, ఆయా సంఘాలకు సంబంధించిన ప్రతినిధులు పలుకూరి జోసఫ్ బాబు, బీర్నిడి కుమార్, వంకాయలపాటి రాందాస్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## 555 బాటిళ్ల గోవా మద్యం స్వాధీనం



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గోవా నుండి అధిక మోతాదులో మద్యాన్ని తెప్పిస్తూ నగరంలో అధిక రేట్లకు అమ్ముతున్న వాళ్లను గుంటూరు 2 ఎక్సైంజ్ అధికారులు అదుపులోకి తీసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. డిప్యూటీ కమిషనర్ అరుణ్ కుమారి తెలిపిన వివరాల ప్రకారం డిస్టిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్, గుంటూరు వి. అరుణ కుమారి ఆదేశలతో, గుంటూరు ఇ యస్ టీయఫ్ టీం, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ గుంటూరు -2 సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం సుమారు 1.00 గంటల సమయం లో నల్లపాడు పోలీస్ స్టేషన్ నుండి ఇన్నర్ రింగ్ రోడ్ కు వచ్చు మార్గం లో చెరువుకట్ట వద్ద ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకొని విచారించగా తన వద్ద గోవా రాష్ట్రం కి సంబంధించిన 180 యమ్ యల్ పరిమాణము గల (123) ( ఆఫీసర్స్ ఛాయస్ ప్రెస్టీజ్ విస్కీ ) మద్యం సీసాలను గుర్తించమన్నారు. ఈ మద్యం సీసాలను నగరానికి చెందిన టంకశాల బాజీ బాబు (బాబీ) నుండి తీసుకున్నట్లు తెలిపాడని,తదుపరి టంకశాల బాజీ బాబు ను విచారించగా తాను మరో ముగ్గురు వ్యక్తులతో కలసి గోవా రాష్ట్రం నికి వెళ్లి తక్కువ ధరకు మద్యం ను కొనుగోలు చేసి గుంటూరు పరిసర ప్రాంతం లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ మద్యం సీసాలు గోరంట్ల గ్రామం లోని రవీంద్ర నగర్ లో ఒక భవనం లో దాచి ఉంచినట్లు గుర్తించారు నిందితుల వద్ద నుండి ఈ కేసు లో మొత్తం 180 యమ్ యల్ పరిమాణం గల 555 మద్యం సీసాలను, ఆరు సెల్ ఫోన్ లతో పాటు ఒక మోటార్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సత్తనపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకమ శెట్టి మహేష్ బాబు ప్రధాన నిందితుడు టంకశాల బాజీ బాబు కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై పలు సెక్షన్ల పై కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు అరుణ్ కుమారి తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు

## హాస్టల్లోనే ఫార్మసీ విద్యార్థిని ప్రసవం.!

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు కలెక్టర్, ఎస్పీ ఆఫీస్‌కు కూత వేటు దూరంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహంలో 19 ఏళ్ల ఫార్మసీ విద్యార్థిని ఆడబిడ్డకు జన్మనివ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రకాశం జిల్లాకు దర్శికి చెందిన విద్యార్థిని హాస్టల్లోనే ప్రసవించడంతో అధికారులు జీజీహెచ్ కి తరలించారు. ఈఘటనపై కలెక్టర్ నాగలక్ష్మీ హెచ్ డబ్ల్యూ ఓ జయప్రదను సస్పెండ్ చేసి విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. సమీప బంధువు గర్భానికి కారణమని సమాచారం.

## శాంతి భద్రతలను కాపాడటంలో రాజీపడొద్దు

**సీఐ ఎం.నజీర్ బేగ్ కి ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచన**



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంపాలెం సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఎం నజీర్ బేగ్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని, గంజాయి, గుండాయిజం, అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాద, సానుకూల ధోరణితో నడుచుకోవాలని, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి నిలిపి ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సీఐ కి సూచించారు.అనంతరం సిఐ ఎం నజీర్ బేగ్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెరుగైన పనితీరుతో ముందుకు వెళ్తానని, ప్రజా సంరక్షణలో కీలక బాధ్యతలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్ బీభత్సం 150 గొర్రెలు మృతి





- డ్రైవర్ నిద్ర మత్తే ప్రమాదానికి కారణం
- ఇద్దరు గొర్రెలు కాపరులకు తీవ్ర గాయాలు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఆదివారం తెల్లవారు జామున గురజాల మండలం పులిపాడు నుంచి దాచేపల్లి వైపు వెళ్తున్న 200 గొర్రెలను రాసుకుంటూ నలుగురు గొర్రెల కాపర్లు వస్తున్నారు. అదే సమయంలో హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న మారుతి ట్రావెల్ బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండి గొర్రెల మండపైకి ఒక్కసారిగా అదే స్పీడ్ తో తొక్కించాడు. ఈ ఘటనలో 150 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఇద్దరు గొర్రెల కాపర్లకు తీవ్ర గాయాలు కాగా గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. వివరాల్లోకి వెళితే దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోఅలంకార్ థియేటర్ ఎదురుగా ఫ్లైఓవర్ అద్దంకి నార్కెట్ పల్లి హైవే పై ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి దాచేపల్లి పోలీసులు చేరుకొని కసు నమోదు చేశారు బస్సు డ్రైవర్ పరారీలో నట్లు దాచేపల్లి సిఐ భాస్కర్ తెలిపారు. ఈ ఘటనతో ఒకసారిగా దాచేపల్లి మండలం యాదవ సోదరులు రోడ్లపైకి వచ్చారు. దేశ దిమ్మరులుగా పొట్ట కోడి కోసం గొర్రెలను కాసుకుంటూ గ్రామ గ్రామాన తిరుగుతావని మారుతీ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల దాదాపు 150 గొర్రెలు మృతి చెందాయని ఆ గొర్రెల కాపర్లు ఇద్దరు గాయాలు పాలయ్యారని రాత్రనక పగలనకా గొర్రెలను కాసుకుంటూ జీవిస్తున్న మాకు ఈ సంఘటన కల్పి వేసిందని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని అద్దంకి నార్కెట్పల్లి హైవేపై బైఠాయించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి చిన్న కుమారుడు గ్రామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ బాధితులకు ధైర్యం చెప్పి నేను అండ గా ఉంటానని భరోసా ఇచ్చారు. బస్సు ట్రావెల్స్ యజమానితో మాట్లాడి వారికి న్యాయం చేయాలని సూచించారు.

**పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పర్యటన**

దాచేపల్లి అద్దంకి నార్కెట్పల్లి హైవేపై జరిగిన ప్రమాదంలో దాదాపు 150 గొర్రెలు మృతి చెందాయి ఈ సంఘటన తెలుసుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు దాచేపల్లి విచ్చేశారు ఘటన గురించి వివరాలు సిఐ భాస్కర్ అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**గొర్రెల బాధితులకు అండగా నిలిచిన జంగా కృష్ణమూర్తి**

దాచేపల్లి నగర పంచాయతీ అలంకార్ థియేటర్ సమీపంలో అద్దంకి నార్కెట్ పల్లి హైవే పై తెల్లవారు జామున గురజాల మండలం పులిపాడు నుంచి దాచేపల్లి వైపు వెళ్తున్న 150 గొర్రెలను హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న ప్రవేట్ ట్రావెల్ బస్సు ఢీ ఈఘటనలో 150 గొర్రెలు అక్కడికక్కడే మృతి, ఇద్దరు గొర్రెల కాపారులకి తీవ్ర గాయాలు అయ్యాయి, ఈ విషయం తెలుసుకొని హుటాహుటిన గుంటూరు నుండి సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తక్షణమే నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టా లని కోరి ప్రభుత్వం నుండి తగినంత సహాయం అందెలా చేస్తాను అని తెలిపి తీవ్రంగా గాయపడిన గొర్రెల కాపరులకు మెరుగైన వైద్యం అందించాలని నర్సరావుపేట గురజాల ప్రభుత్వ వైద్యాశాల అధికారు లను శాసనమండలి సభ్యులు, టి. టి. డి పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ఆదేశించారు.






# సమాజ సేవలు నేటి యువత బాధ్యతగా తీసుకోవాలి

- సిబార్ దంత వైద్య కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు
- గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ కేంద్ర మంత్రి డాక్టర్.పెమ్మసాని



**పెదకాకాని మేజర్ న్యూస్ :** సమాజ సేవలు నేటి యువత బాధ్యతగా తీసుకోవాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్టతగా గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తో కలిసి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఒక విజయవంతమైన మార్గం చూపిస్తున్న మీరందరూ డెంటల్ కాలేజీలో విద్యని అభ్యసిస్తున్న మీరు ఎంతో అదృష్టవంతులు, దంత వైద్య వృత్తి అనేది ఒక చిరునవ్వులకు సంబంధించిన మాత్రమే కాదు, నమ్మకాన్ని ఏర్పర్చ గల ఒక అనుభూతి. ఎంతోమంది వ్యక్తుల మోములలో చిరునవ్వు కురిపించగల ఏకైక వృత్తి. ఇలాంటి వృత్తి నిజంగా దేవుడిచ్చిన వరమని చెప్పాలన్నారు జీవితంలో ఎంతైతే ఆనందంగా ఉంటుందో అదే స్థాయిలో సవాళ్లు కూడా ఎదురవుతుంటాయని, ఆ సవాలను అనునిత్యం ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. దంత వైద్యులుగా మీరు ఎప్పుడూ మీ అభిలాషను అనుసరించాలన్నారు. అమెరికాలో నేను అప్పట్లో రాసిన ఒక పరీక్షకు 792 మార్క్స్ వచ్చాయని, అయితే నాకంటే ఎక్కువగా 800 మార్కులు సాధించిన వ్యక్తులను, స్మార్ట్ గా ఆలోచించే వాళ్లను కూడా నేను కలుపుకొని వెళుతుంటానన్నారు. నెట్వర్కింగ్ అనేది నేడు ఎన్నో కొత్త పుంతలు తొక్కుతుంది, వారితో కూర్చొని వారి జీవితం గురించి తెలుసుకోవడం వల్ల కొత్త దారులు ఆవిష్కరించబడతాయన్నారు. వైద్యం అనేది అందరికీ ఒకటే, కానీ పేషంట్లతో మీరు ఎలా ప్రవర్తిస్తారు! అనేది చాలా ముఖ్యమైనది అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్, సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణ ప్రసాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్. టి. కృష్ణమోహన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి.రమణారెడ్డి, నోడల్ ఆఫీసర్ డాక్టర్. జె. సాయి శంకర్, డాక్టర్.దుర్గాప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.